Dr.V.S.KRISHNA GOVT.DEGREE & PG COLLCEGE (A)
VISAKHAPATNAM
LEARNING RESOURCE CENTRE




# NEWSPAPER CLIPPINGS
# SEPTEMBER - 2025

LEARNING RESOURCE CENTRE
Dr.V.S.KRISHNA GOVERNMENT DEGREE & P.G. COLLEGE (A)
VISAKHAPATNAM

# 01-09-2025 – MONDAY

# NCC UNITS ACTIVITES

**EENADU**

## సేవకు మార్గం ఎన్‌సీసీ

**డాక్టర్ వీఎస్ కృష్ణా డిగ్రీ కళాశాలలో ఎంపికలు**

మద్దిలపాలెం, న్యూస్‌టుడే


క్రమశిక్షణ, దేశభక్తి, సేవా భావానికి మారుపేరుగా నిలుస్తోంది ఎన్‌సీసీ. విద్యార్థి దశ నుంచే దేశానికి సేవ చేయాలని తపనతో వీరంతా ముందుకు సాగుతుంటారు. ప్రధానంగా ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఎన్‌సీసీ విద్యార్థులు ముందంజలో నిలుస్తారు. వీటితో పాటు మొక్కల పెంపకం, ప్రాణాంతక వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం వంటి పనుల్లో ఎన్‌సీసీ క్యాడెట్లు చురుకైన పాత్ర పోషిస్తూ ముందుకు సాగుతుంటారు. డాక్టర్ వీఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సుమారు మూడు వేల మందికి పైగా విద్య అభ్యసిస్తున్నారు. వీరిలో ద్వితీయ, తృతీయ సంవత్సరం కలిపి ప్రస్తుతం 97 మంది ఎన్‌సీసీలో శిక్షణ పొందుతున్నారు. ఆర్మీ విభాగంలో 64 మంది, నేవీ 33 మంది ఉన్నారు. ప్రథమ ఏడాది విద్యార్థులు 50 మందిని త్వరలో ఎంపిక చేయనున్నారు.

**ఇక్కడి ప్రత్యేకతలు**

★ ఇక్కడి ఆర్మీ విభాగంలో 24 మంది మహిళలు, 40 మంది పురుషులు, నేవీలో 11 మంది మహిళలు, 22 మంది పురుషులు శిక్షణ పొందుతున్నారు. ★ డిగ్రీలో సీ కేటగిరీ ధ్రువపత్రానికి సంబంధించి మూడేళ్ల పాటు శిక్షణ ఉంటుంది. ఈ ధ్రువపత్రంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ విభాగాల్లో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా వస్తాయి. ★ ఈ కళాశాల నుంచి సురేశ్ అనే విద్యార్థి 2018లో దిల్లీలో నిర్వహించిన గణతంత్ర పరేడ్‌కు ఎంపికయ్యాడు. ★ సువిశాలమైన మైదానం అందుబాటులో ఉంది. వీటితో పాటు 27 డమ్మీ రైఫిల్స్ అందుబాటులో ఉన్నాయి. ప్రతి వారం ఎన్‌సీసీ విద్యార్థులకు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు శిక్షణ ఉంటుంది. ★ నిష్ణాతులతో రైఫిల్ షూటింగ్‌లో శిక్షణ ఇస్తారు. ఆర్మీకి సంబంధించి 13వ ఆంధ్రా బెటాలియన్ అధికారులు, నేవీ వాళ్లకు 2ఏ నేవీ బెటాలియన్ అధికారులు ఎంపికలు చేస్తుంటారు.



ఎన్‌సీసీలో శిక్షణ పొందుతున్న క్యాడెట్లు



■ **ఆర్మీలో ఉద్యోగం వచ్చింది:** డాక్టర్ వీఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ శిక్షణ పొందడం వల్ల ఆర్మీలో సులభంగా ఉద్యోగం సాధించాను. ప్రస్తుతం హిమాచల్‌ప్రదేశ్‌లో విధులు నిర్వహిస్తున్నాను. విజయనగరం జిల్లా కొత్తవలస ప్రాంతం మాది. తండ్రి రోజు కూలీ. ఎన్‌సీసీ వల్ల ఒత్తిడి జయించి ఆత్మస్థైర్యం పెరుగుతుంది. శరీర దృఢత్వంతో పాటు ఆరోగ్యంగా ఉండొచ్చు.

– **ఎన్.షణ్ముఖరావు ఆర్మీ, అగ్నివీర్**



■ **యువతకు చాలా అవసరం:** ఎన్‌సీసీ వల్ల విద్యార్థులు దేశంలో శక్తిమంతమైన పౌరులుగా ఎదిగి సమాజానికి ఆదర్శంగా నిలవొచ్చు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. యువత చెడు దారి వైపు వెళ్లకుండా క్రమశిక్షణతో జీవించడానికి ఎన్‌సీసీ మంచి మార్గం. చదువు, ఉద్యోగంలో కూడా ఎన్‌సీసీ ధ్రువపత్రాలు ఎంతగానో ఉపయోగపడతాయి. – **మురిపింటి బాలకృష్ణ, ఎన్‌సీసీ అధికారి**

## 03-09-2025 – WEDNESDAY

# CERTIFICATION VERIFICATION FOR DEGREE ADMISSION OF "SPECIAL CATEGORY STUDENTS"

**SHAKSHI**

## డిగ్రీ 'స్పెషల్' అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన గడువు నేడు

మద్దిలపాలెం: డిగ్రీ అడ్మిషన్ల కోసం స్పెషల్ కేటగిరీలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన బుధవారంతో ముగియనున్నట్లు డాక్టర్ వీఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.విజయబాబు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. స్పెషల్ కేటగిరీలైన ఎన్‌సీసీ, స్పోర్ట్స్, సీఏపీ( డిఫెన్స్ పర్సనల్), ఫిజికల్లీ చాలెంజ్డ్ వంటి అభ్య ర్థులు తమ సర్టిఫికెట్లతో కళాశాలకు హాజరు కావాల న్నారు. వివరాల కోసం అడ్మిషన్ల కోఆర్డినేటర్ డాక్టర్ డి.రమేష్‌ను సంప్రదించాలని సూచించారు.

# 05-09-2025 – FRIDAY

# DR.G.ARUN KUMAR, LEC-IN-COMMERCE RECEIVED "AP STATE BEST TEACHER AWARD-2025"

**ANDHRA JYOTHI**

## ఆచార్యులు, అధ్యాపకులకు 'ఉత్తమ' అవార్డులు



ఏయూ ఆచార్యులు దుర్గాప్రసాదరావు, జాలాది రవి, వల్లీకుమారి, అధ్యాపకులు అరుణ్‌కుమార్, రాధ

మద్దిలపాలెం, ఆగస్టు 4 (ఆంధ్ర జ్యోతి): ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని ముగ్గురు ఆచార్యులు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికయ్యారు. కామర్స్ మేనేజ్‌మెంట్ విభాగాధిపతి ఆచార్య జాలాది రవి, అణుభౌతిక శాస్త్ర విభాగం ఆచార్యులు దుర్గాప్రసాదరావు, కంప్యూటర్ సైన్స్ విభాగం ఆచార్యులు వి.వల్లీకుమారి ఎంపియ్యారు. డాక్టర్ వీఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ గెద్దాడ అరుణ్‌కుమార్, జైలు రోడ్డులోని మహిళా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మండవల్లి రాధ రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు.

# 18-09-2025 – THURSDAY

## SEED BALL ACTIVITY UNDER

## “SWACHH ANDHRA SWARNANDHRA PROGRAM”

### BHARATA SAMACHAR

**Swachh Andhra Swarnandhra: Seed Ball Activity at Dr.V.S. Krishna College**



Visakhapatnam,Venkatgiri BharatSamachar,Sept17: As part of the Swachh Andhra Swarnandhra Abhiyan (SASA) September programme, students of Dr.V.S.Krishna Government Degree College (Autonomous) actively participated in a seed ball preparation activity on campus. Students collected a variety of seeds, mixed them with clay, shaped them into balls,and dried them under the sun for later use in green cover enhancement.The initiative drew enthusiastic participation from a large number of students, alongside faculty members.College Principal Dr.I.Vijaya Babu,Vice-Principal Dr.P.Jaya, NSS Regional Coordinator Dr.P. Uma Maheswara Rao, Academic Advisor Dr.K.Sravan Kumar, NSS Programme Officers Dr. G. Vijaya Pratap, Dr. B.Laxmi, and Dr. B. Nageswara Rao, UBA Coordinator Dr. SV. Rama Rao, and Youth Red Cross

Coordinator T.Rama Krishna were present on the occasion. Addressing the gathering, Principal Dr.Vijaya Babu encouraged students to collect useful seeds and scatter them in parks and open spaces to help expand the city's green cover.He also congratulated student-support organisations including NSS,NCC,UBA,YRC, and Haritha Krishna for their efforts in spreading environmental awareness and inspiring youth participation in ecological initiatives.

### EENADU

**విత్తన బంతులతో పచ్చదనం అభివృద్ధి**

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: డాక్టర్ వీఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం విద్యార్థులు వివిధ రకాల విత్తన బంతులు తయారు చేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ. విజయబాబు మాట్లాడుతూ పచ్చదనాన్ని పెంపొందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. విద్యార్థులు తయారు చేసిన విత్తన బంతులను ఖాళీ ప్రదేశాలు, పార్కుల్లో వేయాలని సూచించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి. జయ, అధ్యాపకులు ఉమామహేశ్వరరావు, కె. శ్రావణ్‌కుమార్, జి. వి. ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.




విత్తన బంతులు తయారు చేసున్న విద్యార్థులు

### SHAKSHI

**కృష్ణా కళాశాలలో సీడ్ బాల్స్ తయారీ**

మద్దిలపాలెం : డాక్టర్ వి.ఎస్.కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ విద్యార్థులు సీడ్ బాల్ తయారీని బుధవారం చేపట్టారు. విద్యార్థులు వివిధ రకాల విత్తనాలు సేకరించి మట్టిలో కలిపి, తర్వాత వాటిని బంతులుగా తయారు చేసి సూర్యకాంతిలో ఆరబెట్టారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.విజయ బాబు మాట్లాడుతూ ఉపయోగకరమైన విత్తనాలను సేకరించి పచ్చదనాన్ని పెంచడానికి పార్కుల్లో చల్లాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల్లో పర్యావరణంపై అవగాహన పెంచినందుకు ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, యుబీఏ, హరితకృష్ణ ప్రతినిధులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి.జయ, ఎన్ఎస్ఎస్



సీడ్ బాల్స్ తయారు చేస్తున్న విద్యార్థులు

జోనల్ కో ఆర్డినేటర్ డాక్టర్ పి.ఉమా మహేశ్వర రావు, అకడమిక్ అడ్వైజర్ కె.శ్రావణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు జి.విజయ ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

### THARANAM

**కృష్ణా ప్రభుత్వ డిగ్రీకళాశాలలో సీడ్ బాల్ తయారీ**

విశాఖపట్నం,సెప్టెంబర్17(తరంగం ప్రతినిధి)

ఎస్ఎఎస్ఎ సెప్టెంబర్ నెల కార్యక్రమంలో భాగంగా గ్రీన్ ఏపీ కార్యక్రమాన్ని డాక్టర్ వి.ఎస్.కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ విద్యార్థులు సీడ్ బాల్ తయారీ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొన్నారు.విద్యార్థులు వివిధ రకాల విత్తనాలను సేకరించి మట్టిలో కలిపి,తరువాత వాటిని బంతులుగా తయారు చేసి సూర్యకాంతిలో ఆరబెట్టారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ. విజయబాబు,వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి.జయ,ఎన్ఎస్ఎస్ జోనల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి. ఉమా



మహేశ్వరరావు,అకడమిక్ అడ్వైజర్ డాక్టర్ కె. శ్రావణ్ కుమార్,ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ జి. విజయ ప్రతాప్,డాక్టర్ బి. లక్ష్మీ, డాక్టర్ బి.నాగేశ్వర రావు, యు.బి.ఎ.కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.వి. రామారావు, యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ టి. రామ కృష్ణ పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.ఉపయోగకరమైన విత్తనాలను సేకరించి పచ్చదనాన్ని పెంచడానికి పార్కులలో చల్లాలని ప్రిన్సిపాల్ విద్యార్థులను కోరారు.విద్యార్థులలో పర్యావరణ అవగాహన పెంచినందుకు విద్యార్థి సహాయ సంస్థలు ఎన్ఎస్ఎస్,ఎన్సిసి, యుబిఎ,వైఆర్సి, హరిత కృష్ణలను ఆయన అభినందించారు.

# 21-09-2025 - SUNDAY

## SAPLING PLANTS UNDER

## "SWACHH ANDHRA SWARNANDHRA PROGRAM"

### PUBLICA VAARTHA

**ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటాలి**



గాజువాక. సెప్టెంబర్ 20(పబ్లిక్ వార్త ప్రతినిధి):
విశాఖ డాక్టర్ వి.ఎస్ .కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఎ)లో స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర మరియు వాతావరణ కార్యాచరణ దినోత్సవాన్ని శనివారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్, అధ్యాపకులు,విద్యార్థులు మొక్కలు నాటారు. అదేవిధంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్‌నునిషేధించాలని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఐ. విజయబాబు విద్యార్థులు పర్యావరణ అనుకూల జీవనశైలిని అనుసరించాలని మరియు ప్లాస్టిక్‌ను ఒకసారి ఉపయోగించడంపై ప్రజలు సున్నితంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి. జయ, ఎన్ఎస్ఎస్ జోనల్ ఆఫీసర్ డాక్టర్ పి. ఉమామహేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ జి. విజయ ప్రతాప్, డాక్టర్ బి. లక్ష్మి, డాక్టర్ బి. నాగేశ్వరరావు, యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్, టి. రామ కృష్ణ, సీనియర్ లెక్చరర్లు డాక్టర్ కె. రామారావు, డాక్టర్ పి. గోపాల నాయుడు, డాక్టర్ ఎం. గోపి, డాక్టర్ ఎన్. భగవాన్, రెడ్ క్రాస్ ప్రతినిధులు ఎస్. కె. ఎల్. రావు, బి. సంతోష్, ఎపి వాతావరణ కార్యాచరణ స్వచ్ఛంద సేవకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

### THARABAN

**ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటాలి**



విశాఖపట్నం.సెప్టెంబర్20(తరణం ప్రతినిధి)
స్థానిక డాక్టర్ వి.ఎస్ .కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఎ)లో స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర మరియు వాతావరణ కార్యాచరణ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్, అధ్యాపకులు,విద్యార్థులు మొక్కలు నాటారు. అదేవిధంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్‌నునిషేధించాలని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఐ.విజయబాబు విద్యార్థులు పర్యావరణ అనుకూల జీవనశైలిని అనుసరించాలని మరియు ప్లాస్టిక్‌ను ఒకసారి ఉపయోగించడంపై ప్రజలు సున్నితంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి. జయ, ఎన్ఎస్ఎస్ జోనల్ ఆఫీసర్ డాక్టర్ పి.ఉమా మహేశ్వరరావు,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ జి. విజయ ప్రతాప్, డాక్టర్ బి. లక్ష్మి, డాక్టర్ బి. నాగేశ్వరరావు,యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్,టి.రామ కృష్ణ,సీనియర్ లెక్చరర్లు డాక్టర్ కె.రామారావు, డాక్టర్ పి.గోపాల నాయుడు, డాక్టర్ ఎం.గోపి, డాక్టర్ ఎన్. భగవాన్, రెడ్ క్రాస్ ప్రతినిధులు ఎస్.కె.ఎల్. రావు,బి.సంతోష్, ఎపి వాతావరణ కార్యాచరణ స్వచ్ఛంద సేవకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

### SHSKSHI

**విద్యార్థులంతా మొక్కలు నాటి సంరక్షించాలి**



**మొక్కలు నాటుతున్న ప్రిన్సిపాల్ విజయబాబు, తదితరులు**

మద్దిలపాలెం : డాక్టర్ వి.ఎస్.కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ్ ఆంధ్ర – స్వర్ణాంధ్ర, వాతావరణ కార్యాచరణ దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.విజయబాబు, అధ్యాపకులు, విద్యార్థులు మొక్కలు నాటారు. అనంతరం ప్లాస్టిక్ నిషేధించాలని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విజయబాబు మాట్లాడుతూ విద్యార్థులు పర్యావరణ అనుకూల జీవనశైలిని అనుసరించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జయ, ఎన్ఎస్ఎస్ జోనల్ ఆఫీసర్ డాక్టర్ పి.ఉమామహేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ జి.విజయ ప్రతాప్, డాక్టర్ బి.లక్ష్మి, డాక్టర్ బి.నాగేశ్వరరావు, యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ టి.రామకృష్ణ, సీనియర్ లెక్చరర్లు డాక్టర్ కె.రామారావు, డాక్టర్ పి.గోపాల నాయుడు, డాక్టర్ ఎం.గోపి, డాక్టర్ ఎన్.భగవాన్, రెడ్‌క్రాస్ ప్రతినిధులు ఎస్.కె.ఎల్.రావు, బి.సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

### EENADU

**సమష్టి కృషితో 'స్వచ్ఛాంధ్ర..'**



తీర శుభ్రతలో పాల్గొన్న కమిషనర్ కేతన్‌గార్గ్



కృష్ణా డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటుతున్న దృశ్యం



23వ వార్డులో తేలేకంటాని పార్కులో..

**డీఎంహెచ్‌వో పట్టణ ఆరోగ్య కేంద్రాల సందర్శన**



**గర్భిణులకు సామూహిక సీమంతాలు**

# 22-09-2025 – MONDAY

# A MEETING ORGANISED WITH "ALUMNI"

## ANDHRA JYOTHI

### కాలేజీ అభివృద్ధికి పూర్వ విద్యార్థులు సహకరించాలి

» కృష్ణా కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌బాబు



కృష్ణా కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌బాబుతో పూర్వ విద్యార్థులు

మద్దిలపాలెం, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ వీఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు సహకరించాలని కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌బాబు కోరారు. కళాశాలలో ఆదివారం నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డిగ్రీ, పీజీ కళాశాలల్లో నిర్వహించే కార్యక్రమాలకు పూర్వ విద్యార్థులు అందిస్తున్న సహకారా

కోరారు. పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు సమయం హేమంత్‌కుమార్ మాట్లాడుతూ కృష్ణా కళాశాలలో చదివి బయటకు వెళ్లిన వేలాదిమంది విద్యార్థులు రీ-యూనియన్ ఏర్పాటు చేస్తామన్నారు. తమ సంఘం ద్వారా విద్యార్థులకు ఆదుకనే కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జయ, అధ్యాపకులు ఉమామహేశ్వరరావు,

## BHARATA SAMACHAR

### Principal I.Vijaya Babu Stresses Alumni Role in Strengthening College Progress



Visakhapatnam,Venkatgiri, BharatSamachar,Sept21: An alumni meet of Dr.V.S.Krishna Government Degree College was held today under the chairmanship of Principal Dr.I.Vijaya Babu.

Speaking on the occasion,the Principal lauded the efforts of former students in supporting the institution and expressed gratitude for their continued

tives being undertaken.He stressed that alumni cooperation plays a vital role in the overall development of the college.Several alumni shared their views and suggested that a structured plan

be introduced through the alumni association to sponsor the education of underprivileged students.They also assured their active involvement

infrastructure and academi growth.Vice-Principal Dr.P.Jaya Coordinator Dr.G.V.Pratap Alumni Association Presiden S.Hemanth Kumar,Secretar P.Rammohan Reddy,Treasure Venkataramana,and member Leela Prasad,Ratnaprabha Dr.G.Arun Kumar,Dr.C.V.S Ravindranath,& D P.UmamaheswaraRao wer

## ANDHRA PRABHA

### కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు సహకరించాలి

కృష్ణ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్‌బాబు



సిరిపురం, సెప్టెంబర్21 (ఆంధ్రప్రభ): పూర్వ విద్యార్థులు కళాశాల అభివృద్ధికి సహకరించాలని డాక్టర్ వీఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్ బాబు పేర్కొన్నారు. ఈమేరకు వారు విద్యార్థులతో ఆదివారం ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు పూర్వ విద్యార్థులు అధికంగా ఆదుకోవాలని కోరారు. పూర్వ విద్యార్థుల సంఘం ప్రెసిడెంట్ హేమంత్ కుమార్, 19.08.23 కార్యదర్శి పి.రామ్మోహన్ రెడ్డి, ట్రెజరర్ వెంకటరమణ, సభ్యులు లీలా ప్రసాద్, రత్నప్రభ, అరుణ్ కుమార్, సివిఎస్ టీవీఎస్ రవీంద్ర నాథ్, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## SHAKSHI



పూర్వ విద్యార్థుల జేఏసీ అధ్యక్షుడు హేమంత్‌ను సత్కరిస్తున్న ప్రిన్సిపల్ విజయబాబు

మద్దిలపాలెం : డాక్టర్ వి.ఎస్.కృష్ణా డిగ్రీ కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు చేస్తున్న కృషిని ప్రిన్సిపల్ డాక్టర్ ఐ.విజయబాబు కొనియాడారు. కళాశాల పూర్వ విద్యార్థుల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ వారి అభిప్రాయాలు తెలిపారు. కళాశాలలో పేద విద్యార్థులను చదివించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. పూర్వ విద్యార్థుల జేఏసీ ద్వారా కళాశాల అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు. అనంతరం పూర్వ విద్యార్థుల జేఏసీ అధ్యక్షుడు హేమంత్‌ను ప్రిన్సిపల్ విజయబాబు సత్కరించి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి.జయ, కో ఆర్డినేటర్ జి.వి.ప్రతాప్ ప్రెసిడెంట్ ఎస్.హేమంత్ కుమార్, కార్యదర్శి పి.రామ్మోహన్ రెడ్డి, ట్రెజరర్ వెంకటరమణ మెంబర్స్ లీలా ప్రసాద్, రత్నప్రభ, తదితరులు పాల్గొన్నారు.

## EENADU

### కళాశాల అభివృద్ధికి సహకరించాలి

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: డాక్టర్ వీఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి కళాశాల పూర్వ విద్యార్థులు సహకరించాలని ప్రిన్సిపల్ డాక్టర్ ఐ.విజయబాబు అన్నారు. కళాశాల ప్రాంగణంలో ఆదివారం పూర్వ విద్యార్థులు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కళాశాలలో చేపడుతున్న అభివృద్ధి పనుల గురించి వివరించారు. కళాశాల వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ పి.జయ, పూర్వ విద్యార్థులు ఎస్. హేమంత్‌కుమార్, పి.రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థులతో కళాశాల ప్రిన్సిపల్ విజయబాబు, అధ్యాపకులు

## NEWS LEADER

### వేలాది మందితో 'రీ యూనియన్'

జరిపించేందుకు కృష్ణా కళాశాల పూర్వ విద్యార్థుల ఏర్పాట్లు



**విశాఖపట్నం, న్యూస్‌లీడర్, సెప్టెంబర్ 21:** వేలాది మంది పూర్వ విద్యార్థులతో 'రీ యూనియన్' నిర్వహించేందుకు విశాఖలోని డాక్టర్ వీఎస్ కృష్ణా కళాశాల అప్పటి విద్యార్థులు ప్రయత్నిస్తున్నారు. అందులో భాగంగా ఈ సమ్మేళనానికి అందరూ సహకరించాలంటూ ఆ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.విజయబాబు కోరారు. 1999లోని కళాశాల ఎన్నికల్లో విజయం సాధించిన విద్యార్థి సంఘం నేత, ప్రస్తుత పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడిగా ఉన్న సమయం హేమంత్ కుమార్‌తో ఈ మేరకు అంతా చర్చించారు. కృష్ణా కళాశాలలో చదువుకుని ప్రస్తుతం ఏపీ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడిగా సేవలందిస్తున్న హేమంత్‌ను ఈ సందర్భంగా వారంతా దుశ్శాలువాత సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. అనంతరం ఆలుమ్ని అసోసియేషన్ కో-ఆర్డినేటర్ ప్రతాప్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన ప్రొఫెసర్ అరుణ్, డాక్టర్ పి.జయ, మీడియా కో-ఆర్డినేటర్ పి.ఉమామహేశ్వరరావు తదితరులు మాట్లాడారు. అరుణ్‌ను ఘనంగా సత్కరించారు. పూర్వ విద్యార్థుల సంఘ నాయకులు మోహన్ రెడ్డి, వెంకట రమణ, సుజాత, లీలాప్రసాద్‌ను కూడా సత్కరించారు. కాలేజీ అభివృద్ధికి అంతా సహకరించాలని, విద్యార్థుల సంక్షేమానికి పాటుపడాలని నిర్వాహకులు కోరారు. ఈ ఏడాది కృష్ణా కళాశాల నుంచి ముగ్గురు

# 23-09-2025 – TUESDAY

# K.SATYANARAYANA, IPS, ADDITIONAL DGP (UTTAR PRADESH) DELIAVARED LECTURE ON "GOAL SETTING & CAREER OPPORTUNITIES"

**EENADU**

## లక్ష్యంతో ముందుకు సాగితేనే విజయం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఒక లక్ష్యంతో విద్యార్థులు ముందుకు సాగితే విజయం వరిస్తుందని అదనపు డీజీపీ (ఉత్తర్‌ప్రదేశ్) కె.సత్యనారాయణ సూచించారు. వీఎస్ కృష్ణా డిగ్రీకళాశాలలో సోమవారం విద్యార్థులకు లక్ష్య నిర్ధారణ, వృత్తి అవకాశాలు అంశంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పుస్తక పఠనంతో విద్యార్థుల్లో మేధో వికాసం కలుగుతుందన్నారు. పోటీ పరీక్షలకు ఏవిధంగా సన్నద్ధం కావాలి, ఎటువంటి పుస్తకాలు చదవాలనే అంశాలను వివరించారు. ప్రిన్సిపల్ ఐ.విజయబాబు, వైస్ ప్రిన్సిపల్ పి.జయ, అధ్యాపకులు కె.రవిబాబు, ఎం.రాజేశ్వరరావు, శ్రావణ్‌కుమార్, ఎం.శ్రీనివాసప్రసాద్, బి.సూర్యనారాయణ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కె.సత్యనారాయణ

# 24-09-2025 – WEDNESDAY

# SAPLING PLANTS DUIRNG PROGRAM ORGANISED ON "SWATCHCHTHA HI SEVA"

## AJAD NEWS

### మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచాలి

● వస్త్ర సంచులను వినియోగించండి ● స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలను జయప్రదం చేయాలి ● స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర విజయవంతం చేయండి ● డాక్టర్ ఐ విజయ బాబు, ప్రిన్సిపాల్, డాక్టర్ వి ఎస్ కృష్ణ డిగ్రీ కాలేజీ



## ANDHRA JYOTHI

### 'పర్యావరణహిత జీవనం అలవర్చుకోవాలి'



## SHAKSHI

### పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



కృష్ణా కళాశాలలో మొక్క నాటుతున్న ప్రిన్సిపాల్ విజయబాబు

## ANDHRA PRABHA

### మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచాలి

డాక్టర్ వి.ఎస్.కృష్ణ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.విజయబాబు



## GREATER TODAY

### మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- వస్త్ర సంచులను వినియోగించండి
- స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలను జయప్రదం చేయాలి
- స్వర్ణాంధ్ర - స్వచ్ఛంధ్ర విజయవంతం చేయండి
- డాక్టర్ ఐ.విజయ బాబు డాక్టర్ వివిఎస్ కృష్ణ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్





## FUTURES INDIA

### వస్త్ర సంచులను వినియోగించండి



## EENADU

### వస్త్ర సంచులతో పర్యావరణ పరిరక్షణ

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని డాక్టర్ వీఎస్‌కృష్ణా ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ.విజయబాబు కోరారు. మంగళవారం కళాశాల ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, గ్రీన్ క్లైమేట్ టీం ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ సంచులను విడనాడాలని, వాటికి బదులు వస్త్ర సంచులను వినియోగించాలని కోరారు. అనంతరం నారతో చేసిన సంచులను ప్రదర్శించారు. కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు.



వస్త్ర సంచులను ప్రదర్శిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

## NEWS ONE

### మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచాలి

వస్త్ర సంచులను వినియోగించండి

డాక్టర్ ఐ విజయ బాబు, ప్రిన్సిపాల్, డాక్టర్ వి ఎస్ కృష్ణ డిగ్రీ కాలేజ్





## 27-09-2025 – SATURDAY

# COLLEGE QUIZ TEAM WON SECOND PLACE AT GITAM UNIVERSITY ON "PARYAVARANAM & PRAKRITHI PARIRAKSHANA"

### THARANAM

## డా.వి.ఎస్.కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛత ఈ సేవ

విశాఖపట్నం.సెప్టెంబర్27(తరణం ప్రతినిధి)

స్థానిక డాక్టర్.వి.ఎస్.కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి)నందు గురువారం స్వచ్ఛభారత్ మిషన్ లో భాగంగా స్వచ్ఛయోత్సవం నినాదముతో స్వచ్ఛత ఈ సేవ ( స్వచ్ఛత ఈ సేవా 2025) కాంపెయిన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.ఐ. విజయబాబు అధ్యక్షత వహించి మొక్కలు నాటడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ పి. చిరంజీవి మరియు చీఫ్ మేనేజర్ దిలీప్ శుక్లా,కశ్రీ ప్రసాద్,సీనియర్ మేనేజర్ త్రిమూర్తి మరియు బ్యాంక్ ఇతర సిబ్బంది పాల్గొని మొక్కలను డొనేట్ చేసి నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్.పి.జయ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్.బి.లక్ష్మీ మరియు డాక్టర్.బి.నాగేశ్వరరావు, యూపీఏ కోఆర్డినేటర్ డాక్టర్. ఎస్.వి.రామారావు,యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ శ్రీ టి. రామకృష్ణ,హరిత కృష్ణ ఎకో క్లబ్ కోఆర్డినేట్ డాక్టర్.వి. పద్మజ మరియు ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. అధ్యాపకులు మరియు విద్యార్థులు కాలేజ్ క్యాంపస్ క్లీనింగ్ కార్యక్రమంలో కూడా పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



### EENADU

## పర్యావరణ పరిరక్షణ పోటీల్లో ప్రతిభ



ధ్రువపత్రాలు అందుకున్న విద్యార్థులతో అధ్యాపకులు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: ప్రకృతి, పర్యావరణంపై యువతలో అవగాహన కల్పించే దిశగా అపోలో టైర్స్ లిమిటెడ్ సంస్థ గీతం డీమ్డ్ వర్సిటీ వేదికగా పలు కళాశాలల విద్యార్థులకు శుక్రవారం క్విజ్ పోటీలు నిర్వహించింది. మొత్తం 8 కళాశాలల జట్లు ఈ పోటీల్లో పాల్గొనగా ఏపీ తరఫున ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి గీతం, కృష్ణా ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు విజయం సాధించి ఫైనల్స్‌కు అర్హత సాధించారు. గీతం పర్యావరణ శాస్త్ర విభాగం విద్యార్థులు బంగారు రితిక, విష్ణుసారథి ప్రథమ స్థానం, వీఎస్ కృష్ణా ప్రభుత్వ కళాశాలకు చెందిన ఎం.అచ్చంనాయుడు, పి.సాయికుమార్ ద్వితీయస్థానాల్లో నిలిచారు. ఈ జట్లు ఈ ఏడాది డిసెంబరులో కేరళలో జరగనున్న ఫైనల్స్‌లో ఇతర రాష్ట్రాల జట్లతో టైటిల్ కోసం పోటీ పడతారని అపోలో టైర్స్ సంస్థ సీఎస్ఆర్ విభాగ ప్రతినిధి లీఫెన్ తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.వేదవతి, జీవశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ నీరజ్ మిశ్ర, కార్యక్రమ కో-ఆర్డినేటర్ కె.సురేశ్‌కుమార్ తదితర అధ్యాపకులు ధ్రువపత్రాలు, బహుమతులు అందజేశారు.

### VISALANDRA

## అపోలో టైర్స్ క్విజ్ పోటీ విజేత గీతం, కృష్ణ కళాశాల విద్యార్థులు

విశాలాంధ్ర - మధురవాడ: పర్యావరణ, ప్రకృతి పరిరక్షణపై యువతలో అవగాహన కల్పించడానికి ప్రముఖ టైర్ల తయారీ సంస్థ అపోలో టైర్స్ లిమిటెడ్ కళాశాలల విద్యార్థులకు జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న క్విజ్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ తరపున ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, కృష్ణా ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు విజయం సాధించి ఫైనల్స్‌కు అర్హత సాధించారు. గీతం విశ్వవిద్యాలయం వేదికగా శుక్రవారం ఈ పోటీలను నిర్వహించారు. మొత్తం 8 కళాశాలల జట్లు ఈ పోటీలలో పాల్గొనగా గీతం పర్యావరణ శాస్త్ర విభాగం విద్యార్థులు బంగారు రితిక, శ్రీవిష్ణు సారధి ప్రథమ స్థానంలో నిలిచారు. కృష్ణా ప్రభుత్వ కళాశాలకు చెందిన ఎమ్.అచ్చంనాయుడు, పి.సాయికుమార్ ద్వితీయ స్థానంలో నిలిచారు. విజేతలు ఈ ఏడాది డిసెంబర్‌లో కేరళలో నిర్వహించే ఫైనల్ పోటీలలో ఇతర రాష్ట్రాల జట్లతో టైటిల్ కోసం పోటీ పడతారని అపోలో టైర్స్ సిఎస్ఆర్ విభాగం ప్రతినిధి లీఫెన్ తెలిపారు. కాగా పోటీల ముగింపు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.వేదవతి, జీవ శాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ నీరజ్‌మిశ్ర, కార్యక్రమ కోఆర్డినేటర్ డాక్టర్ కె.సూరేష్ కుమార్ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు.




### ANDHRA PRABHA

## అపోలో టైర్స్ క్విజ్ పోటీ విజేత గీతం, కృష్ణ కళాశాల విద్యార్థులు



సాగర్ నగర్,సెప్టెంబర్ 26(ఆంధ్ర ప్రభ) పర్యావరణ మరియు ప్రకృతి పరిరక్షణపై యువతలో అవగాహన కల్పించడానికి ప్రముఖ టైర్ల తయారీ సంస్థ అపోలో టైర్స్ లిమిటెడ్ కళాశాలల విద్యార్థులకు జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న క్విజ్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ తరపున ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మరియు కృష్ణా ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు విజయం సాధించి ఫైనల్స్కు అర్హత సాధించారు. గీతం విశ్వవిద్యాలయం వేదికగా శుక్రవారం ఈ పోటీలను నిర్వహించారు. మొత్తం 8 కళాశాలల జట్లు ఈ పోటీలలో పాల్గొనగా గీతం పర్యావరణ శాస్త్ర విభాగం విద్యార్థులు బంగారు రితిక, శ్రీవిష్ణు సారథి ప్రథమ స్థానంలో నిలిచారు. కృష్ణా ప్రభుత్వ కళాశాలకు చెందిన ఎమ్.అచ్చంనాయుడు, పి.సాయికుమార్ ద్వితీయ స్థానంలో నిలిచారు. విజేతలు ఈ ఏడాది డిసెంబర్లో కేరళలో నిర్వహించే ఫైనల్ పోటీలలో ఇతర రాష్ట్రాల జట్లతో టైటిల్ కోసం పోటీ పడతారని అపోలో టైర్స్ సిఎస్ఆర్ విభాగం ప్రతినిధి లీఫెన్ తెలిపారు. కాగా పోటీల ముగింపు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.వేదవతి, జీవ శాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ నీరజ్మిశ్ర, కార్యక్రమ కోఆరినేటర్ డాకర్ కె.సూరేష్ కుమార్ పోటీలలో విజేతలకు బహుమతులు

# 28-09-2023 – SUNDAY

# A MEETING ORAGANISED ON

# "BCDE PROGRAMME"

**ANDHRA PRABHA**

## కాలేజీ ప్రాంగణంలో స్వచ్ఛభారత్



సిరిపురం, సెప్టెంబర్27(ఆంధ్రప్రభ): నగరంలోని డాక్టర్ వి ఎస్ కృష్ణ డాక్టర్. వి. ఎస్. కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో గురువారం అనగా స్వచ్ఛభారత్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కాలేజీ ప్రాంగణంలో ఉన్న చెత్తను తొలగించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. ఐ. విజయబాబు అధ్యక్షత వహించి మొక్కలునాటడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ పి. చిరంజీవి, చీఫ్ మేనేజర్ దిలీప్ శుక్లా, కర్రీ ప్రసాద్, సీనియర్ మేనేజర్ త్రిమూర్తి తదితరులు పాల్గొన్నారు.

**SHAKSHI**

## కృష్ణా కళాశాలలో స్వచ్ఛతా హీ సేవ



మొక్క నాటుతున్న ప్రిన్సిపాల్ విజయబాబు

మద్దిలపాలెం : డాక్టర్ వి.ఎస్.కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా స్వచ్ఛతా హీ సేవ ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.విజయబాబు మొక్కలు నాటారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ రీజినల్ మేనేజర్ పి.చిరంజీవి, చీఫ్ మేనేజర్ దిలీప్ శుక్లా, త్రిమూర్తి పాల్గొన్నారు.